అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 19, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :269 | పేజీలు :04

ఏ 1 కేటీఆర్

- ఫార్ములా - ఈ కార్ రేసులో ఏసీబీ కేసు
- ఏ-2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్
- ఏ-3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లు
- త్వరలోనే ముగ్గురికీ నోటీసులు

02

ప్రభుత్వానికి నివేదిస్తాం..

ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్

చిక్కుల్లో మంత్రులు

02

- మంత్రులిద్దరిపై వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలు
- కబ్జాదారులకు సహకరిస్తున్నారంటూ విమర్శలు
- పలిమెల, ఆజంజాహి ఘటనతో అమాత్యులపై ఆగ్రహావేశాలు
- సర్కార్‌పై పోరుకు సిద్ధమవుతున్న రైతులు, కార్మిక సంఘాలు
- అధికార పార్టీని ఇరుకున పెడుతున్న వరుస సంఘటనలు
- ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతున్న ప్రజాప్రతినిధుల నిర్ణయాలు

వివాదాల్లో కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిక్కుల్లో పడ్డారు. సొంత నియోజకవర్గాల్లో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న పరిణామాలు ఆమాత్యులిద్దరినీ ఇరకాటంలోకి నెట్టాయి. వరంగల్ తూర్పులోని ఆజంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేత అంశం సురేఖను విమర్శల పాలుచేస్తుండగా, మంథని నియోజకర్గంలోని పలిమెల మండలంలో పేద రైతులకు చెందిన సుమారు 200 ఎకరాల సీలింగ్ భూమి వారికి తెలియకుండానే ఓ సిమెంట్ కంపెనీకి కట్టబెట్టడం శ్రీధర్‌బాబుకు తలనొప్పిగా మారింది. కబ్జాదారులకు మంత్రులు అండగా నిలుస్తున్నారన్న విమర్శలు మూటగట్టుకునే పరిస్థితి నెలకొంది. అక్రమార్కులు చెరబట్టిన భూములను దక్కించేందుకు ఓపక్క కార్మికులు.. మరోపక్క రైతులు పోరుబాటకు సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలన్నీ తమకు నష్టం కలిగించే అవకాశం ఉందని భావిస్తున్న సర్కార్ దిద్దుబాటు చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే పలిమెల భూబాగోతంపై కలెక్టర్ విచారణకు ఆదేశించగా.. వరంగల్ తూర్పులో మంత్రి సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఇవాళ ప్రెస్‌మీట్ నిర్వహించి కార్మిక భవనం కూల్చివేతపై స్పందించడం, ఆజంజాహి భూములన్నీ పేద కార్మికులకే చెందాలని పేర్కొనడం గమనార్హం.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

బాబుగారు న్యాయం చేస్తారా ?

- మరో లగచర్లగా పలిమెల మారనుందా ?
- మా భూములు మాకేనని రైతులు పోరాటం చేస్తారా..
- జిల్లాలో జోరుగా కొనసాగుతున్న చర్చ
- దక్కన్‌కు భూముల రిజిస్ట్రేషన్‌పై అధికారుల విచారణ
- తహసీల్దార్‌పై చర్యల బాధ్యత సీసీఎల్ఏకు అప్పగింత

05

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల పలిమెల... మరో లగచర్లగా మారనున్నదా ? కార్పొరేట్ కంపెనీని గ్రామంలో కాలుపెట్టకుండా అడ్డుకునేందుకు రైతులు మరో భూ పోరాటానికి సిద్ధమవుతున్నారా? అనే ప్రశ్నలకు స్థానికుల నుంచి ఔననే సమాధానమే వస్తున్నది. ఒకటి కాదు.. రెండు కాదు.. సుమారు 200 ఎకరాల భూమిని లాక్కునేందుకు రంగం సిద్ధమవడంతో 60 ఏళ్లుగా కాస్తులో ఉన్న రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఇప్పటికే 102 ఎకరాలు దక్కన్ సిమెంట్స్ పేరిట రిజిస్ట్రేషన్ కాగా, మరో 100 ఎకరాలు స్లాట్ బుకింగ్‌లో ఉన్నట్లు తెలుసుకొని ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే వీటి రిజిస్ట్రేషన్లను సర్కార్ నిలిపివేయగా.. ఈ తతంగమంతా కాస్తులో ఉన్న రైతులకు తెలియకుండానే కొనసాగడం గమనార్హం. స్థానిక ఎమ్మెల్యే, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కనుసన్నల్లో ఈ భూబాగోతం నడుస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో పరిశ్రమల మంత్రి రైతులకు న్యాయం చేస్తారా ? అక్రమార్కులకు అండగా నిలిచి దక్కన్ సిమెంట్స్‌కు భూములు కట్టబెడతారా ? అనే చర్చ జిల్లాలో జోరుగా సాగుతున్నది.

– అక్షరదర్బార్, మహదేవ్‌పూర్

అర్ధరాత్రి వసూళ్ల దౌర్జన్యం..

- కాళేశ్వరంలో కొందరు వ్యక్తుల హల్‌చల్
- టెండర్ పేరిట అక్రమ వసూళ్లు
- జాతీయ రహదారిపై బాజాప్త భాగోతం
- మిన్నకుంటున్న నిఘా విభాగం

05

అది ఓ పవిత్ర పుణ్యక్షేత్రం. అలాంటి పవిత్ర పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న గ్రామానికి మంచి పేరు తీసుకురావాల్సింది ఉండగా కొందరు వ్యక్తులు అపవిత్ర కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం గ్రామంలో కొందరు వ్యక్తులు అర్ధరాత్రులు అక్రమ వసూళ్ల దౌర్జన్యం చేస్తున్నట్లుగా సమాచారం. టెండర్ పేరుతో అడ్డగోలుగా వాహనాదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ హల్చల్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. పంచాయితీ రాజ్ చట్ట నిబంధనలకు విరుద్ధంగా మా రూల్స్ మా ఇష్టం అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కొత్త దందాకు తెరలేపారు. ఈ క్రమంలోనే కొన్ని రశీదు బుక్స్ నే ప్రత్యేకంగా సృష్టించుకుని ఇసుక లారీల నుండి డబ్బులు వసూళ్లు చేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

– అక్షర దర్బార్, కాటారం

గురువారం
19.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

చిక్కుల్లో మంత్రులు

- వివాదాల్లో కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- మంత్రులిద్దరిపై వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలు
- కబ్జాదారులకు సహకరిస్తున్నారంటూ విమర్శలు
- పలిమెల, ఆజంజాహి ఘటనతో అమాత్యులపై ఆగ్రహావేశాలు
- సర్కార్‌పై పోరుకు సిద్ధమవుతున్న రైతులు, కార్మిక సంఘాలు
- అధికార పార్టీని ఇరుకున పెడుతున్న వరుస సంఘటనలు
- ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతున్న ప్రజాప్రతినిధుల నిర్ణయాలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిక్కుల్లో పడ్డారు. సొంత నియోజకవర్గాల్లో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న పరిణామాలు ఆమాత్యులిద్దరినీ ఇరకాటంలోకి నెట్టాయి. వరంగల్ తూర్పులోని ఆజంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేత అంశం సురేఖను విమర్శల పాలుచేస్తుండగా, మంథని నియోజకర్గంలోని పలిమెల మండలంలో పేద రైతులకు చెందిన సుమారు 200 ఎకరాల సీలింగ్ భూమి వారికి తెలియకుండానే ఓ సిమెంట్ కంపెనీకి కట్టబెట్టడం శ్రీధర్‌బాబుకు తలనొప్పిగా మారింది. కబ్జాదారులకు మంత్రులు అండగా నిలుస్తున్నారన్న విమర్శలు మూటగట్టు కునే పరిస్థితి నెలకొంది. అక్రమార్కులు చెరబట్టిన భూములను దక్కించేందుకు ఓపక్క కార్మికులు.. మరోపక్క రైతులు పోరుబాటకు సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలన్నీ తమకు నష్టం కలిగించే అవకాశం ఉందని భావిస్తున్న సర్కార్ దిద్దుబాటు చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే పలిమెల భూబాగోతంపై కలెక్టర్ విచారణకు ఆదేశించగా.. వరంగల్ తూర్పులో మంత్రి సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఇవాళ ప్రెస్‌మీట్ నిర్వహించి కార్మిక భవనం కూల్చివేతపై స్పందించడం, ఆజంజాహి భూములన్నీ పేద కార్మికులకే చెందాలని పేర్కొనడం గమనార్హం.

ఆ భూములు కార్మికులకే చెందాలి

వరంగల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మీడియా సమావేశంలో మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా ఏనాడూ కబ్జాదారునిగా తనకు పెరులేదన్నారు. ఓం నమః శివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైద్రాబాద్‌లో కలిశారన్నారు. కేటీఆర్, కేసీఆర్, కవిత దూరం అవుతారు కాబట్టి తాను నమశ్శివాయను దగ్గరికి తీశానన్నారు. తాను ఎప్పుడూ కార్మికుల పక్షమే ఉంటానని అన్నారు. అజంజహి గ్రౌండ్ లోని స్థలాన్ని తాను కబ్జ చేశానని కొందరు అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. కార్మిక భవనం స్థలం విషయంలో తన ప్రమేయం ఉండదన్నారు. ఆజంజాహి కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. పేదలను ఆదుకోవడమే తప్ప, కబ్జాలకు పాల్పడడం కొండామురళీ చరిత్రలో లేదన్నారు. ఆజంజాహి భూములు జోలికి వెళ్లిన వాళ్లంతా నష్టపోయారని, ఆజంజాహి భూమున్ని పేద కార్మికులకే చెందాలని మురళి అన్నారు.

ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దు

వరంగల్ నగరంలోని ఆజంజాహి మిల్లు కార్మిక భవనం వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గురువారం ఉదయం కార్మిక భవన స్థలాన్ని వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ పరిశీలించారు. ఈమేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు వివాదాస్పద స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పలిమెల రైతులకు న్యాయం జరిగేనా..?

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సరిహద్దుల్లోని పలిమెల గ్రామంలో ఒకటి కాదు.. రెండు కాదు.. సుమారు 200 ఎకరాల భూమిని 60 ఏళ్లుగా కాస్తులో ఉన్న రైతుల నుంచి లాక్కునేందుకు అంతాసిద్ధమైంది. ఇప్పటికే 102 ఎకరాలు దక్కన్ సిమెంట్స్ పేరిట రిజిస్ట్రేషన్ కాగా, మరో 100 ఎకరాలు స్లాట్ బుకింగ్‌లో ఉంది. వీటి రిజిస్ట్రేషన్లను ప్రస్తుతం ప్రభుత్వం నిలిపివేసింది. ఈ తతంగమంతా కాస్తులో ఉన్న రైతులకు తెలియకుండానే కొనసాగడం గమనార్హం. ఈ బాగోతమంతా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కనుసన్నల్లో నడుస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో ఆయన రైతులకు న్యాయం చేస్తారా ? అక్రమార్కులను అందలం ఎక్కించి దక్కన్ సిమెంట్స్‌కు భూములు కట్టబెడతాడా? అనే చర్చ జిల్లాలో జోరుగా సాగుతున్నది. కాగా, ఇంత జరుగుతున్నా మంత్రి శ్రీధర్‌బాబు మాత్రం ఇప్పటివరకు పెదవి విప్పకపోవడం కొసమెరుపు.

కొనసాగుతున్న విచారణ

పలిమెలలో భూముల రిజిస్ట్రేషన్‌పై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్ ఈ ఉదంతంపై విచారణ జరిపారు. ఇక్కడి రైతులు కాస్తులో ఉన్న భూములను 2008లో మంథని, ధన్వాడ, లద్నాపూర్ తదితర గ్రామాల నేతలు రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇప్పుడు గుట్టు చప్పుడు కా కుండా దక్కన్‌కు కట్టబెట్టారు. అసలు దక్కన్ సంస్థ ఇక్కడికి ఎలా వచ్చింది ? దీని వెనుక అసలు సూత్రధారులెవరు ? భూముల రిజిస్ట్రేషన్ చేయిస్తున్నది ఎవరు ? తహసీల్దార్ తన కార్యాలయంలో కాకుండా వేరే చోట రిజిస్ట్రేషన్ చేయాల్సిన అవసరం ఏముంది ? తెరవెనుక ఎవరున్నారు ? అనేది బహిరంగ రహస్యంగా ఉంది. ఈ విషయమై సబ్ కలెక్టర్ రైతుల నుంచి వివరాలు సేకరించి తహసీల్దార్‌పై వచ్చిన ఆరోపణలను కలెక్టర్‌కు విన్నవించగా, అతడిపై చర్యల బాధ్యతలను సీసీఎల్ఏకు అప్పగించారు.

కబ్జాకోరుకు అండగా కొండా ..!

వరంగల్‌లో ఆజంజాహి మిల్లు కార్మికుల కోసం 75 ఏండ్ల క్రితం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించగా అప్పటి నుంచి అందులోనే కార్మిక భవనం ఉన్నది. అయితే రూ. కోట్ల విలువ చేసే 1450 గజాల భూమిలో మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అండతో నగరానికి చెందిన ఓ వస్త్ర వ్యాపారి విలువైన స్థలాన్ని కబ్జాచేశారనే ఆరోపణలు కలకలంరేపుతున్నాయి. రెండు రోజుల క్రితం కాంప్లెక్సు నిర్మాణం కోసం భూమిపూజ చేయడంతో వెంటనే ఈ భవనాన్ని కూల్చివేశారు. కార్మిక భవన్‌ను కూల్చి ప్రైవేట్ కాంప్లెక్సు పనులు చేపట్టడంపై కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు నిరసనబాట పట్టాయి. ఆ స్థలం కార్మికులకే ఉంటుందని, ప్రైవేట్ వ్యక్తులకు ఇక్కడ హక్కులు ఎలా ఉంటాయని ప్రశ్నిస్తున్నాయి. కార్మిక భవనం స్థలం కబ్జాకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ప్రతిపక్షాలు, కార్మికులు, కార్మిక సంఘాల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తడంతో కొండా మురళి ఈ వివాదం నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే నేడు ప్రెస్‌మీట్ నిర్వహించి భూకబ్జాలతో తనకు ఎలాంటి సంబంధంలేదని తేల్చిచెప్పడం గమనార్హం.

ఏ-1గా కేటీఆర్

- ఫార్ములా - ఈ కార్ రేసులో ఏసీబీ కేసు
- ఏ-2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్
- ఏ-3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లు
- త్వరలోనే ముగ్గురికీ నోటీసులు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫార్ములా ఈ-కార్ రేసింగ్పై ఏసీబీ విచారణ మొదలైంది. రేసింగ్లో అవకతవకలపై కేసు నమోదు చేసింది. ఇందులో ఏ-1గా అప్పటి మున్సిపల్ శాఖా మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏ-2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ-3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చింది.

త్వరలోనే ఈ కేసు విచారణ నిమిత్తం ఏసీబీ వీరికి నోటీసులు జారీ చేసే అవకాశముంది. ఈ వ్యవహారంలో కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇటీవలే ప్రభుత్వానికి అనుమతి మంజూరు చేశారు.

గవర్నర్ అనుమతితో సర్కారు తదుపరి చర్యలకు ఉపక్రమించింది. సోమవారం కేబినెట్ సమావేశంలో నిర్ణయం మేరకు ఈ-కార్ రేసింగ్పై విచారణ చేపట్టాలని ఏసీబీకి మంగళవారం సీఎస్ శాంతికుమారి లేఖ రాశారు.

2022 అక్టోబరు 25న ఒప్పందం

ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌పై 2022 అక్టోబరు 25న ఒప్పందం కుదిరింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్ జెన్, పురపాలక శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు హైదరాబాద్లో నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్‌లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. ఈ-కార్ రేసింగ్‌లో వివాదాస్పదంగా మారిన విదేశీ సంస్థకు నగదు చెల్లింపులపై ప్రధానంగా దర్యాప్తు జరగనుంది. హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థికశాఖ, ఆర్బీఐ అనుమతి లేకుండానే రూ.55 కోట్ల చెల్లింపులు జరిగాయి. వీటిలోనూ రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. విదేశీ సంస్థకు నగదు చెల్లింపులపై ఏసీబీ దర్యాప్తు చేయనుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ తన విచారణలో నిబంధనలకు విరుద్ధంగా ఈ-రేసింగ్కు నిధుల చెల్లింపునకు అనుమతులు ఎవరు ఇచ్చారు?, నిధులు ఎక్కడికి చేరాయి?, ఎవరెవరి చేతులు మారాయో? దర్యాప్తు చేయనుంది.

అన్ని వాస్తవాలు వివరిస్తా ..

కాగా ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు నమోదుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ-కార్ రేసులో కుంభకోణం జరిగిందని అంటున్నారని, కావాలంటే దీనిపై శుక్రవారం శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. తాను సభలో అన్ని వాస్తవాలు వివరిస్తానని ప్రభుత్వానికి దమ్ముంటే చర్చ పెట్టాలని సవాల్ విసిరారు.

బలగం మొగిలయ్య

కన్నుమూత

- దుగ్గొండిలో విషాదఛాయలు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మొగిలయ్య మృతి పట్ల పలువురి సంతాపం
- టాలీవుడ్ లో తీవ్ర విషాదం

అక్షర దర్బార్, దుగ్గొండి :

టాలీవుడ్ కమెడియన్ వేణు యెల్దండి దర్శకత్వం వహించిన సినిమా బలగం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పాపులర్ అయిన జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూశారు. కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. మొగిలయ్య మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, బలగం సినిమా డైరెక్టర్ వేణు యెల్దండి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ పిసిసి సభ్యులు అశోక్ రెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, వరంగల్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య , కళాకారులు, యోచన, తాళ్ల సునీల్, నటీనటులు సంతాపం ప్రకటించారు.

బలగం సినిమాతో పేరు ప్రఖ్యాతలు

బలగం సినిమా ద్వారా పాపులర్ అయిన జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూశారు. కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆయన వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున మరణించారు. గతంలో మొగిలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బలగం సినిమా డైరక్టర్ వేణు యెల్దండి, చిత్ర యూనిట్ తో పాటు ప్రభుత్వం దళిత బంధు

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కూడా అందించి ఆర్థిక సాయం అందించింది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో విడుదలైన బలగం సినిమా సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని క్లైమాక్స్ లో భావోద్వేగ భరితమైన పాటను ఆలపించి ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నారు. ఈ సినిమాతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లుగా మొగిలయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితోపాటు హార్ట్ ప్రాబ్లంతో బాధపడుతున్నారు. ఇప్పటికే ఆయనకు తెలంగాణ ప్రభు త్వం చికిత్స అందించింది. హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్యసదుపాయాలను కల్పించారు. ఆత ర్వాత బలగం సినిమా డైరెక్టర్ వేణుతోపాటు, మెగాస్టార్ చిరంజీవి సైతం ఆయనకు ఆర్థిక సాయం చేశారు. కానీ మళ్లీ కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల ఆయన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు అసుపత్రికి తరలించారు. మొగిలయ్య మరణం పట్ల బలగం సినిమా డైరెక్టర్ వేణు యెల్దండి, నటీనటులు సంతాపం ప్రకటించారు.

సీఎం సంతాపం

తెలంగాణ జానపద కళాకారుడు పస్తం మొగిలయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడబుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డక్కీ) వాయిస్తూ ఆయన సతీమణి కొమురమ్మ పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివని, తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు.

దుగ్గొండి లో తీవ్ర విషాదం..

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు అద్దం పట్టేలా ఇటీవల ప్రజల్లో అత్యంత ఆదరణ పొందిన బలగం సినిమాలో తన పాట ద్వారా తెలుగు రాష్ట్ర ప్రజల్లో చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న బలగం మొగలయ్య స్వస్థలం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం. అనారోగ్యంతో ఆయన మృతి పట్ల దుగ్గొండి మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. మొగిలయ్యను కడసారి చూసేందుకు ప్రజలు భారీగా తరలి వస్తున్నారు.

కొమరమ్మకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నివాళులర్పిస్తున్న అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ రెడ్డి

రూ.లక్ష ఆర్థిక సాయం

- ఫోన్లో పరామర్శించిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే దొంతి
- ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా

బలగం సినిమా ద్వారా దేశ వ్యాప్తంగా పేరుపొందిన బలగం మొగిలయ్య మృతి తీరని లోటని, ఆయన కుటుంబాన్ని ప్రజాప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం మొగిలయ్య భార్య కొమురమ్మను వారు ఫోన్లో పరామర్శించారు. అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న వేళ మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. యాభై వేలు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ.యాభై వేలు దాహన సంస్కారాల నిమిత్తం తమ ప్రతినిధులైన హుస్నాబాద్ నియోజకవర్గ పీసీసీ సభ్యుడు అశోక్ రెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి ద్వారా బలగం కొమరమ్మకు అందజేశారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- ఆర్డీఓ డాక్టర్ నారాయణ
- పరకాల పట్టణంలో సర్వేను పరిశీంచిన అధికారి

అక్షర దర్బార్, పరకాల : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ అన్నారు. గురువారం పరకాల మున్సిపల్ 14 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేసి, అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రత కార్డు, ఇంటి యజమానురాల ఫొటో సేకరించాలని, తద్వారా యాప్ లో పొందుపరచాలని తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధికారి ఇనుగాల రమాదేవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొక్కిరాల స్వాతి, అమినా, ఆకుల అశోక్, ఆర్పీ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో డాక్టర్ నారాయణ

వరి నారును పరిశీలిస్తున్న ఎంఏవో శ్రీనివాస్

వరి నారులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నారుమడి క్షేత్రాన్ని పరిశీలించిన ఎంఏఓ శ్రీనివాస్

అక్షర దర్బార్, పరకాల : గురువారం పరకాల విలీన గ్రామమైన రాజీపేట గ్రామంలోని వరి నారు మడి క్షేత్రని పరకాల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యాసంగిలో చలి ప్రభావం నుండి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు & ఎరుపు రంగులోకి మరియు కొన్నిసార్లు నారు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టవలిసిన రక్షణ చర్యలు గురించి తెలిపారు. సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలని, జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయి. కావున జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నారు ఆరోగ్యంగా పెరగడడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియా కి 2 గ్రాముల కార్బెండాజిమ్ + మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేయాలి. కాండం తొలుచు పురుగు బారినుండి కాపాడుకోడానికి కార్బోఫురాన్ 3 జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అహ్మద్ రజా, రైతులు సాంబయ్య, పరుశురాం, తుమ్మల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నర్సంపేట అభివృద్ధి

ఎమ్మెల్యే దొంతితోనే సాధ్యం

- పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్
- పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభం

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితోనే నర్సంపేట పట్టణా అభివృద్ధి సాధ్యమని పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గురువారం నర్సంపేట పట్టణం 19వ వార్డులో పలు అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ..రూ.కోటి అరవై లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద-సాంబయ్య, ఓర్సు అంజలీ-అశోక్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కమలాకర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కీసరి నరేందర్, పుల్లూరి సాంబయ్య, కోడిజుట్టు చంద్రమౌళి, మహాదేవని జగదీష్, మహాదేవని రాజ్ వీర్, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసరి రాజీవ్, నాడెం కన్నా, అందె అశోక్, అమీర్, కొలువుల శివ, అందె రంజిత్, గణపతి, తదితరులు పాల్గొన్నారు..

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న లక్ష్మీరామానంద్

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను, రైస్ మిల్లులను, ప్రభుత్వ గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.. మండలంలోని గిర్నిబావిలో గల గుణాలోకేశ్వర రైస్ మిల్ తొగర్రాయి, దుగ్గొండి, మైసంపల్లి, లక్ష్మీపురం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను, లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం గిర్నిబావిలోని మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ హాస్టల్ ని తనిఖీ చేసి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని సూచించారు. ఆమెవెంట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎంపీవో శ్రీధర్ గౌడ్, గురుకుల ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, పంచాయతి కార్యదర్శి కొండల్ రెడ్డి, ఆర్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న అడిషినల్ కలెక్టర్ సంధ్యారాణి

ఏసీపీని సన్మానిస్తున్న స్వేరోస్ నాయకులు

ఏసీపీని కలిసిన స్వేరోస్

అక్షర దర్బార్, పరకాల : పరకాలకు నూతన ఎసిపి గా సతీష్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టడంతో స్వేరోస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఎ సి పి మాట్లాడుతూ యువత తప్పుదారిలో వెళ్లకుండా మంచి క్రమశిక్షణతో మెదిలే విధంగా వారిని సక్రమమైన పద్ధతిలో వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్, జిల్లా కోశాధికారి మంద మనోజ్, దొగ్గల వినయ్, పరకాల యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మచ్చ రాజేష్, పరకాల మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలువేరు రాఘవ, వెంకటేష్, సాయికుమార్, అరవింద్, గణేష్, సుధాకర్, కవి రాజు పాల్గొన్నారు.

పంబాల కులాన్ని ధ్రువీకరించాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు రౌతు హరికృష్ణ

అక్షర దర్బార్, దుగ్గొండి: ఎస్సీ కుల వర్గీకరణలో భాగంగా పంబాల కులాన్ని 'ఏ' కేటగిరీలో నమోదు చేయాలని వరంగల్ జిల్లా పంబాల కుల సంఘం అధ్యక్షుడు రౌతు హరికృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు హన్మకొండ కలెక్టరేట్ లో ఎస్సీ వర్గీకరణ జ్యూడీషియల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. పంబాల కులం స్థితిగతులను ప్రభుత్వం పరిశీలించాలని, పంబాల కులస్తులు ప్రభుత్వ ఫలాలపరంగా అత్యంతగా వెనుకబడిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షులు సుద్దల కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బత్తుల పాండు, గడ్డం రాజయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల భూపాల్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల కమలాకర్, రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గడ్డం రాజయ్య, రౌతు ఎల్లయ్య, పంబాల కులస్తులు గడ్డం మొగిలి, రౌతు సాయిజగత్ బోడ లింగమూర్తి, పల్లెర్ల భాస్కర్, బోడ చిన్నతిరుపతి, మొగ్గం రఘుపతి,గోవర్ధన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రౌతు హరికృష్ణ

అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి క్షేత్రంలో గురువారం పరకాల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, సిరంగి సతీష్ కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు కానుగుల గోపీనాథ్, ఆలయ చైర్మన్ సాయిని దేశపతి, ఆలయ గురు స్వామీ మాణిక్యం బాపురావు తదితరులు పాల్గొన్నారు.

ధరణి రద్దుతో రైతుల సంబురాలు

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే దొంతి చిత్రపటాలకు పాలాభిషేకం

అక్షర దర్బార్, చెన్నారావుపేట : రైతులను నట్టేట ముంచిన ధరణి పోర్టల్ ను రద్దు చేసి భూమాత పేరుతో నూతన రెవెన్యూ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడాన్ని హర్షిస్తూ చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో రైతులు గురువారం సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాదావత్ బాలు ఎండి రఫీ బిట్ల శ్రీనివాస్ పింగిలి రజక రెడ్డి చిలుపురి వీరస్వామి గంధం బాలరాజు రాధారపు యకాంబరం అంబాల శ్రీనివాస్ జరుపుల ప్రవీణ్ జరుపుల శ్రీను పులి చేరి నరేష్ ఎండి సుభాన్ ఎండి రజాక్ మెండే భద్రయ్య ఏడాకుల మల్లయ్య రాధారపు ఐలయ్య భూక్య రవి అంబాల రంజిత్ మేడే విజేందర్ బిక్కు జరుపుల కిషన్ భూక్య రాజేందర్ కొర్ర కిషన్ బోడ కిషన్ కొర్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జల్లి గ్రామంలో సీఎం, మంత్రి,ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు

అమిత్ షా క్షమాపణ చెప్పాలి

: డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి

అక్షర దర్బార్,శాయంపేట: భారత రాజ్యాంగం, అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి డిమాండ్ చేశారు. అమిత్ షా వాక్యాలను నిరసిస్తూ శాయంపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. దేశ ప్రజలకు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్క, స్వేచ్ఛ, మానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లె బోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శ తిరుపతి

సమావేశంలో మాట్లాడుతున్న పలిమెల గ్రామ రైతులు

బాబుగారు న్యాయం చేస్తారా?

- మరో లగచర్లగా పలిమెల మారనుందా ?
- మా భూములు మాకేనని రైతులు పోరాటం చేస్తారా..
- జిల్లాలో జోరుగా కొనసాగుతున్న చర్చ
- దక్కన్‌కు భూముల రిజిస్ట్రేషన్‌పై అధికారుల విచారణ
- తహసీల్దార్‌పై చర్యల బాధ్యత సీసీఎల్ఏకు అప్పగింత

అక్షరదర్బార్, మహదేవ్‌పూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల పలిమెల... మరో లగచర్లగా మారనున్నదా ? కార్పొరేట్ కంపెనీని గ్రామంలో కాలుపెట్టకుండా అడ్డుకునేందుకు రైతులు మరో భూపోరాటానికి సిద్ధమవుతున్నారా? అనే ప్రశ్నలకు స్థానికుల నుంచి ఔననే సమాధానమే వస్తున్నది. ఒకటి కాదు.. రెండు కాదు.. సుమారు 200 ఎకరాల భూమిని లాక్కునేందుకు రంగం సిద్ధమవడంతో 60 ఏళ్లుగా కాస్తులో ఉన్న రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఇప్పటికే 102 ఎకరాలు దక్కన్ సిమెంట్స్ పేరిట రిజిస్ట్రేషన్ కాగా, మరో 100 ఎకరాలు స్లాట్ బుకింగ్‌లో ఉన్నట్లు తెలుసుకొని ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే వీటి రిజిస్ట్రేషన్లను సర్కార్ నిలిపివేయగా.. ఈ తతంగమంతా కాస్తులో ఉన్న రైతులకు తెలియకుండానే కొనసాగడం గమనార్హం. స్థానిక ఎమ్మెల్యే, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కనుసన్నల్లో ఈ భూబాగోతం నడుస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో పరిశ్రమల మంత్రి రైతులకు న్యాయం చేస్తారా ? అక్రమార్కులకు అండగా నిలిచి దక్కన్ సిమెంట్స్‌కు భూములు కట్టబెడతారా ? అనే చర్చ జిల్లాలో జోరుగా సాగుతున్నది.

200 ఎకరాలు రిజిస్ట్రేషన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి సమీపంలోని పలిమెల మండల కేంద్రంలోని పచ్చని పంట భూములను సిమెంట్ పరిశ్రమకు అప్పగించేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కనుసన్నల్లోనే ఈ తతంగం సాగుతోందనే విమర్శలు వస్తున్నాయి. సుమారు 300 ఎకరాల పేదల భూమికి ఎసరు పెట్టిన ప్రభుత్వ పెద్దలు, రైతులకు తెలియకుండానే వారికి చెందిన సుమారు 200 ఎకరాలను కొన్నేండ్ల కిందటే తన అనుచరుల పేర రిజిస్ట్రేషన్ చేయించారు. ఇప్పుడు వారి నుంచి దక్కన్ సిమెంట్ పేరు మీదికి మళ్లీ రిజిస్ట్రేషన్ చేస్తుండడంతో విషయం కాస్తా బట్టబయలైంది. తమ జీవనాధారమైన భూములు పోతున్నాయని తెలిసి రైతులు, పేదల భూములు కొల్లగొడుతున్న మంత్రిపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగుతున్నారు. తమ భూములను వదులుకునేదిలేదని రైతులు తేల్చిచెప్తున్నారు.

తహసీల్దార్ పాత్రపై విచారణ

పలిమెలలో భూముల రిజిస్ట్రేషన్‌పై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్ ఈ ఉదంతంపై విచారణ జరిపారు. రైతులు కాస్తులో ఉన్న భూములను 2008లో మంథని, ధన్వాడ, లద్నాపూర్ తదితర గ్రామాల నేతలు రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇప్పుడు గుట్టు చప్పుడు కాకుండా దక్కన్‌కు కట్టబెట్టారు. అసలు దక్కన్ సంస్థ ఇక్కడికి ఎలా వచ్చింది ? దీని వెనుక సూత్రధారులెవరు ? భూముల రిజిస్ట్రేషన్ చేయిస్తున్నది ఎవరు ? తహసీల్దార్ తన కార్యాలయంలో కాకుండా వేరే చోట రిజిస్ట్రేషన్ చేయాల్సిన అవసరం ఏముంది ? తెర వెనుక ఎవరున్నారు ? అనేది మిస్టరీగా ఉంది. ఈ విషయమై మండలకేంద్రంలో సబ్ కలెక్టర్ రైతుల నుంచి వివరాలు సేకరించారు. వారి వద్దనున్న అన్ని రికార్డులు పరిశీలించారు. తహసీల్దార్‌పై వచ్చిన ఆరోపణలను కలెక్టర్‌కు విన్నవించగా, అతడిపై చర్యల బాధ్యతలను సీసీఎల్ఏకు అప్పగించడం గమనార్హం. ప్రస్తుతం తహ సీల్దార్ లీవ్‌లో వెళ్లడం కొసమెరుపు.

అర్ధరాత్రి వసూళ్ల దౌర్జన్యం..

- కాళేశ్వరంలో కొందరు వ్యక్తుల హల్చల్
- టెండర్ పేరిట అక్రమ వసూళ్లు
- జాతీయ రహదారిపై బాజాప్త భాగోతం
- మిన్నకుంటున్న నిఘా విభాగం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత మోహన్ రెడ్డి

అక్షర దర్బార్,కాటారం: పవిత్ర పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న కాళేశ్వరం గ్రామానికి కొంతమంది వ్యక్తులు అపవిత్ర కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం గ్రామంలో కొందరు వ్యక్తులు అర్ధరాత్రులు అక్రమ వసూళ్ల దౌర్జన్యం చేస్తున్నట్లుగా సమాచారం. టెండర్ పేరుతో అడ్డగోలుగా వాహనాదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ హల్చల్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే కొన్ని రశీదు బుక్స్ నే ప్రత్యేకంగా సృష్టించుకుని ఇసుక లారీల నుండి డబ్బులు వసూళ్లు చేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా పట్టించుకోవాల్సిన వ్యవస్థను కాస్తా వారి వసూళ్ల బాగోతంలో భాగస్వాములను చేయగా మౌనమేలనోయంటూ మిన్నకుండి పోయిన వైనం మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో హాట్ టాపిక్ గా మారింది. అక్రమ వసూళ్లను ప్రశ్నించిన కొందరి వ్యక్తులపై దాడికి దిగినట్లుగా తెలుస్తుండగా ఒకరిపై ఒకరూ పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నట్లుగా ఇన్ఫర్మేషన్.

టెండర్ పేరుతో అక్రమ వసూళ్లు ...?

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరాలయం,గోదావరి పరిసరాల అభివృద్ధి కోసం పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గత నెల 14న టెండర్ ద్వారా పార్కింగ్ ఫీజు వసూలు చేసుకోవడానికి వేలంపాట నిర్వహించారు. వేలంపాటను అదునుగా తీసుకున్న టెండర్ దారు కాళేశ్వరం గ్రామానికి చెందిన వ్యక్తి అతని పాట్నర్స్ తో కలిసి ప్రతీ ఇసుక లారీకి రూ.200 చొప్పున దౌర్జన్యంగా వసూలు చేసినట్లుగా సమాచారం. అలాగే అంతరాష్ట్ర వంతెన మీదుగా మహారాష్ట్ర టూ తెలంగాణ కు వచ్చే ఇతరత్ర వాహనాల నుండీ అక్రమంగా వసూళ్లు చేసి లక్షల్లో సంపాదించినట్లుగా అక్కడ జోరుగా ప్రచారం జరుగుతుంది.ఇంతలా ఈ బాగోతం జరుగుతున్నప్పటికినీ పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు సైతం సదరు టెండర్ దారులకు వంత పాడినట్లుగా వినికిడి.

మీడియా ముసుగు దౌర్జన్యాన్ని అరికట్టాలి

కాళేశ్వరం పరిధిలో పార్కింగ్ పేరుతో మీడియాకు చెందిన కొందరు వ్యక్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి కోరారు. గురువారం కాళేశ్వరం లో టెండర్ దారులకు సంబంధించిన వ్యక్తుల చేతిలో గాయపడ్డ బాధితులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి మాట్లాడారు.కాళేశ్వరం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మీడియా,రాజకీయ అండదండలతో అక్రమార్జనకు పాల్పతుండగా పానెం సంతోష్,పంతంగి సతీష్,రేవెల్లి రాకేష్లు వీడియోలు తీసి ప్రశ్నించారన్నారు. ఈ నేపథ్యంలో వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ దాడులకు తెగబడుతున్నారని మోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు పేరు చెప్పుకునే అక్రమాలకు పాల్పడుతున్నారని వారి అక్రమాలపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

బీజేపీలో యువతకు అధిక ప్రాధాన్యత

జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి: బీజేపీలో యువతకే అధిక ప్రాధాన్యం ఉంటుందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం దుగ్గొండి మండలం రేబల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చెల్పూరి రాకేష్ తో పాటు పలువురు నాయకులు బిజెపిలో చేరగా వారికి రాణాప్రతాప్ రెడ్డి కమలం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చెల్పూరి రాజు, పొగాకు విగ్నేష్ ఏడుకొండ కర్ణాకర్, బొమ్మగాని రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

చెల్పూరి రాకేష్ కు స్వాగతం పలుకుతున్న రాణాప్రతాప్ రెడ్డి

రైతులకు మేలు చేయండి

- బీఆర్ఎస్ మహదేవపూర్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి

అక్షర దర్బార్,మహాదేవపూర్: డెక్కన్ సిమెంట్ కంపెనీకి రిజిస్ట్రేషన్ అయిన భూములను వెంటనే రైతులకు పట్టాలు చేయించి రైతులకు మేలు చేయాలని పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. తాము గత 20 సంవత్సరాలుగా రైతుల పక్షాన భూములు పోకుండా పోరాటం చేస్తున్నామని ముందు ముందు రైతుల పేరు మీద పట్టాల అయ్యే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల దృష్టి మరల్చి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే రైతులకు మేలు చేసేలా కార్యాచరణ రూపొందించి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా కొంతమంది కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులను , రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని వారి బెదిరింపులకు బెదిరేది లేదని త్వరలో మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపెల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో కెసిఆర్, కేటీఆర్ లను కలిసి స్థానిక సమస్యలు వివరిస్తామని ఆయన తెలిపారు



మీడియాతో మాట్లాడుతున్న జవ్వాజి తిరుపతి